శుక్రవారం
1 మే 2026
సంపుటి: 18 సంచిక:105
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

RNI No. APTEL/2008/24928Postal Registration No.: VZM/22/2020-2022 Period of Renewal

# ప్రజాస్వామ్యం

తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

## కింగ్ మేకర్!

టుడేస్ చాణక్య ఎగ్జిట్ పోల్స్: టీవీకే 52-74, డీఎంకే 114-136, అన్నాడీఎంకే- 34-56

విజయ్‌తో పొత్తుకు ఎన్డీఏ తహతహ



2 లో

## వానలు ... ఎండలు



అమరావతి: రాష్ట్రంలో విభిన్న వాతావరణ పరిస్థితులు మరికొన్ని రోజులు కొనసాగుతాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. కొన్ని ప్రాంతాల్లో ఎండతీవ్రత, మరికొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేడు (మే1వ తేదీ శుక్రవారం) రాష్ట్రంలో పార్వతీపురం మన్యం జిల్లాలోని బలిజపేట, గరుగుబిల్లి, జియ్యమ్మవలస, కొమరాడ, పార్వతీపురం, సీతంపేట, సీతానగరం, పోలవరం జిల్లాలోని చింతూరు, కూనవరం మండలాల్లో తీవ్ర వడ గాడ్పులు, మరో 49 మండలాల్లో వడ గాడ్పులు వీచే అవకాశం ఉందన్నారు. మరోవైపు అంతర్గత కర్ణాటక నుండి తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు విస్తరించిన ద్రోణి ప్రభావంతో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షా లు కురిసే అవకాశం ఉందన్నారు. రానున్న మూడు రోజులు అకాల వర్షాలకు ఆస్కారం ఉన్నందున రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# అమరావతిలో పలు నిర్మాణాలు

**6 జిల్లాల్లో టిడిపి జిల్లా కార్యాలయాలకు స్థలాల కేటాయింపు**

**రూ.2,540 కోట్ల వ్యయంతో సచివాలయం, ప్రభుత్వ భవనాలు**

**క్వాంటం వ్యాలీలో ట్విన్ టవర్స్‌కు రు.1,208 కోట్లు**

**385 మంది కానిస్టేబుల్స్‌కు పదోన్నతులు -- మంత్రివర్గ నిర్ణయాలు**



అమరావతి : రాజధాని అమరావతిలో పలు నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతిచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో పలు నిర్ణయాలను తీసుకున్నారు. సమావేశం అనంతరం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విలేకరులకు మంత్రివర్గ నిర్ణయాలను వివరించారు. సచివాలయం, శాఖాధిపతులు, జిఎడి టవర్స్ నిర్మాణానికి సంబంధించిన రూ.2,540 కోట్లతో కేబినెట్ అనుమతిచ్చింది. అదే విధంగా అమరావతి క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్స్‌ను రూ.1,208 కోట్ల వ్యయంతో నిర్మించడానికి అనుమతించింది. రాష్ట్ర శాసనసభ భవన నిర్మాణానికి, పాలవాగులపై సివిల్ స్ట్రక్చర్ పనులకు రూ.798 కోట్లకు ఆమోదం తెలిపింది. భూసమీకరణకు సంబంధించిన భూముల్లో అభివృద్ధి పనులకు

వివరాలు2లో..

## నర్మాదాలో పడవ మునక.. నలుగురి మృతి

18 మందిని రక్షించిన ఎస్డీఆర్ఎఫ్, పలువురు గల్లంతు

మధ్యప్రదేశ్ జబల్‌పూర్ బర్గీ డ్యామ్‌లో ప్రమాదం



2 లో

## అగాథంలోకి రూపాయి..



2 లో

# మైనర్ అబార్షన్ కేసులో చట్టాలను మార్చండి

## లైంగికదాడి బాధితుల గర్భస్రావ చట్టంపై కేంద్రానికి సుప్రీం సూచన



ఢిల్లీ ఎయిమ్స్ పిటిషన్‌పై కోర్టు తీవ్ర అభ్యంతరం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: లైంగికదాడి కారణంగా గర్భం దాల్చినప్పుడు, అబార్షన్ చేయించుకోవడానికి నిర్దిష్ట కాలపరిమితి అనేది ఉం డకూడదని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొం ది. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టం ఉండాలని తెలిపింది. ఈ మేరకు లైంగికదాడి బాధితుల గర్భస్రావానికి సంబంధించిన చట్టాన్ని సవరించాలని కేంద్ర ప్రభుత్వానికి భారత సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. 30 వారాల (ఏడున్నర నెలల) గర్భాన్ని వైద్యపరంగా తొలగించుకోవడానికి 15 ఏళ్ల బాలిక కు అనుమతులిస్తూ ఏప్రిల్ 24న సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలను రద్దు చేయాలని కోరుతూ ఢిల్లీ ఎయిమ్స్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు గురువారం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. లైంగికదాడి బాధితులు అవాంఛిత గర్భాలను 20 వారా లు దాటిన తర్వాత కూడా తొలగించుకోవడానికి అనుమతించేలా మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (ఎంటీపీ) చట్టాన్ని సవరించాలని ఈ సందర్భంగా కేంద్రానికి సూచించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం సూచించింది. 'ఇదొక బాలిక లైంగికదాడి కేసు. ఇదొక క్యూరేటివ్ పిటిషన్. ఒకవేళ అబార్షన్ చేసుకునేందుకు అనుమతించకుంటే, ఆ ఘటన బాధితురాలిని జీవితాంతం మానసికంగా

వివరాలు2లో..

## ట్రంప్‌నకు గుండెపోటే!

**చివరి రక్తపుబొట్టు వరకూ పోరాడి ప్రతీకారం తీర్చుకుంటాం**

**ఇరాన్ నేవీ కమాండర్ రేర్ అడ్మిరల్ షారమ్ ఇరానీ**

**ఆ కొత్త ఆయుధం 'హూట్' సూపర్ టార్పెడోనేనా!?**



2 లో

పదో తరగతి పరీక్షల ఫలితాలు విడుదల...

# బాలికలేదే పైచేయి



అమరావతి,: ఏపీ పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఏడాది 85.25 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ ఏడాది ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. బాలికలు 87.9 శాతం ఉత్తీర్ణత,, బాలురు 82.68 శాతం ఉత్తీర్ణత సాధించారు. పదో తరగతి పరీక్షా ఫలితాలను https://results.bse.ap.gov.in/ఈ వైబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు.

బాలికలదే పైచేయి

ఈ ఏడాది ఫలితాల్లో కూడా బాలికలే పైచేయి సాధిం చారు. 87.90 శాతం ఉత్తీర్ణతతో అబ్బాయిల కంటే 5.22 శాతం మెరుగైన ప్రదర్శన కనబరిచారు. విద్యారం గంలో బాలికల ఎదుగుదలకు ఈ ఫలితాలు ఒక నిదర్శనం. ప్రతీ సబ్జెక్టులోనూ, ముఖ్యంగా సెకండ్ లాంగ్వేజ్‌లో 99.82 శాతం మంది ఉత్తీర్ణత సాధించడం విశేషం.

అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఎప్పుడంటే.?

రాష్ట్రంలో టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను మే 25 నుంచి జూన్ 4 వరకు నిర్వహిస్తామని విద్యాశాఖ ప్రక టించింది. ఎగ్జామ్ ఫీజును మే 1 నుంచి 9 వరకు చెల్లించవచ్చునని తెలిపింది. రూ. 50 లేట్ ఫితో మే 25 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని వెల్లడించింది. రీకౌంటింగ్(సబ్జెక్ట్‌కు రూ. 500), రీవెరిఫికేషన్(సబ్జెక్ట్‌కు రూ. 1000) కోసం మే 1 నుంచి 7 వరకు అప్లై చేసుకోవచ్చునని తెలిపింది.

# సుదీర్ఘ యుద్ధానికి సిద్ధం

**రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు**



: పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా.. చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను భారత్ తన సొంత నిర్ణయం మేరకే నిలిపివేసిందని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. అవసరమైతే సుదీర్ఘ యుద్ధానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఏఎన్ఐ నిర్వహించిన నేషనల్ సెక్యూరిటీ సమ్మిట్ 2.0లో మాట్లాడుతూ కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారుసామర్థ్యం లేక ఆపరేషన్ సిందూర్ ను ఆపేయలేదని, అది ఒక వ్యూహాత్మకమైన నిర్ణయమని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. 'ఈ ఆపరేషన్

వివరాలు2లో..

# టీఎంసీదే విజయం

**-టీఎంసీ జోరును ఎగ్జిట్‌పోల్స్, బీజేపీ ఆపలేవు-పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ**



కోల్‌కతా, ఏప్రిల్ 30: పశ్చిమబెంగా ల్‌లో అత్యంత మెజార్టీతో టీఎంసీ గెలుస్తుందని, 226 స్థానాలకు పైగా విజయం సాధిస్తామని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. టీఎంసీ జోరును ఏ ఎగ్జిట్‌పోల్స్, బీజేపీ ఆపలేవని స్పష్టం చేశారు. కౌంటింగ్ రోజున అన్ని కేంద్రాల వద్ద 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని సీఎం మమతా బెనర్జీ తృణమూల్

వివరాలు2లో..

# ఇంటింటి జనగణనకు సర్వం సిద్ధం

## జిల్లా కలెక్టర్ - ఎస్. రాంసుందర్ రెడ్డి

ప్రజాస్వామ్యం విజయనగరం : రేపటినుంచి ప్రారంభం కానున్న ఇంటింటి జనగణన ప్రక్రియకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి చెప్పారు. గురువారం అమరావతి నుంచి రాష్ట్ర జనగణన నోడల్




అధికారి రావత్, స్టేట్ సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ నివాస్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా జనగణన సన్నద్ధతను పరిశీలించారుఈ వీసీలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియలో జిల్లా ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్నట్లు చెప్పారు. మనం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రతి ఛార్జ్ ఆఫీసర్ మరియు ఎన్యూమరేటర్ బాధ్యతగా పనిచేస్తున్నారని తెలిపారు. స్వీయ గణనకు ఈరోజు కూడా అవకాశం ఉందని, క్షేత్ర స్థాయిలో ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నామని వివరించారు. ఇంటింటి ?గణన ప్రక్రియ మరింత పారదర్శకంగా సాగేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ఎన్యూమరేటర్లందరికీ ఇప్పటికే తగిన శిక్షణ ఇచ్చామని, ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించామని



తెలిపారు. రేపటినుంచి ప్రారంభం కానున్న జనగణనలో ?రాబోయే మూడు రోజులు అత్యంతఈ విసిలో జిల్లా నుంచి జాయింట్ కలెక్టర్ ఎస్ సేధు మాధవన్, డీఆర్వో సిహెచ్ సత్తిబాబు, మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, సిపివో పి. బాలాజీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విశాఖ గ్లోబల్ డేటా
# క్యాపిటల్‌గా అవతరణ

### యువతకు రెండు లక్షల ఉద్యోగాలు




భీమునిపట్నం, ప్రజాస్వామ్యం నియోజకవర్గం లోని ఆనందపురం మండలంలో ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ ఏర్పాటు చేసిన అత్యాధునిక డేటా సెంటర్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు లు ప్రారంభించడం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కాకర సురేష్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి, నారా లోకేష్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" విధానంతో కేవలం 6 నెలల వ్యవధిలోనే అన్ని అనుమతులు మంజూరు చేసి గూగుల్ సంస్థను ఆంధ్రప్రదేశ్‌కు రప్పించడం చారిత్రాత్మకమని కొనియాడారు"ఈ డేటా సెంటర్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా రెండు లక్షల మందికి పైగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ముఖ్యంగా క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో మన రాష్ట్ర యువతకు గ్లోబల్ స్థాయి ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి" అని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆనందపురం మండలంలో రహదారులు, విద్యుత్, హై-స్పీడ్ ఇంటర్నెట్ వంటి మౌలిక సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.

## పదవ తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించిన సన్ స్కూల్ విద్యార్థి విద్యార్థినిలు



Y. GOPI CHANDU
HT.NO: 2604129637
597/600



B. AKSHAYA
HT.NO: 2604129311
596/600



K. SATHWIK REDDY
HT.NO: 2604129097
595/600

భీమునిపట్నం ప్రజాస్వామ్యం భీమిలి మండలం, స్థానిక సన్ స్కూల్(2025-26)విద్యా సంవత్సరానికి గాను 10 వ తరగతి పరీక్షలకు 166 మంది విద్యార్థులు హాజరు కాగా 166 మంది విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణతతో పాటు 100% ఫస్ట్ క్లాసులను సాధించారు. వీరిలో 133 మంది విద్యార్థులు 500 పై బడి మార్కులు సాధించారని చెప్పారువీరిలో ప్రథమ స్థానంలో ఎర్ర గోపి చందు 597 మార్కులు, సాధించాడని ద్వితీయ స్థానంలో బొట్ట అక్షయ 596 మార్కులు సాధించింది తృతీయ స్థానంలో కొయ్యా సాత్విక్ రెడ్డి 595 మార్కులుసాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు ఉత్తమమైన ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులతో పాటు గణనీయమైన మార్కులు సాధించిన విద్యార్థులందరికీ సన్ స్కూల్ కరస్పాండెంట్ కైతపల్లి శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు.

# సీ.ఐజి.ఏ.వి రమణకు ఘన వీడ్కోలు




ప్రజాస్వామ్యం / గజపతినగరం:గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న జిఏవి రమణ కు గురువారం రాత్రి సర్కిల్ పరిధిలోని సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. అదేవిధంగా బదిలీపై వెళ్తున్న స్టేషన్ బూర్జవలస ఎస్సై జి.రాజేష్ , మానాపురం ఎస్.ఐ ఆర్ . జయంతి లను సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు . గురువారం సాయంత్రం స్థానిక శ్రీ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనను ఘనంగా సత్కరించారుఈ సందర్భంగా ఆయన సుమారు 21 నెలల పాటు గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పని చేసిన సేవలను వక్తలు గుర్తు చేసుకుంటూ కొనియాడారు. విధి నిర్వహణలో ఆయన చూపిన అంకితభావాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. సన్యాసినాయుడు, ఏఎంసి ఛైర్మన్ పివివి గోపాలరాజు, రాపాక అచ్చం నాయుడు చిరంజీవి రాజు, వైకుంఠం ప్రదీప్ కుమార్, సీరం రెడ్డి రాంకుమార్, బుజ్జి రాజు, సబ్ ఇన్స్పెక్టర్లు కే. కిరణ్ కుమార్ నాయుడు, యు. మహేష్, సీతారాం, పోలీస్ సిబ్బంది , మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# గజపతినగరం సర్కిల్ ఇనస్పెక్టర్ గా ఎస్.సన్యాసినాయుడు

ప్రజాస్వామ్యం/ గజపతినగరం: గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎస్ .సన్యాసినాయుడు గురువారం బాధ్యతలు చేపట్టారు .ఆయన అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు(హుకుం పేట ) నుంచి విజయనగరం జిల్లా గజపతినగరం సి.ఐ గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సీ.ఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు సర్కిల్లో ముఖ్యంగా డ్రగ్స్ విషయంపై దృష్టి సారిస్తున్నట్లు విలేకరులకు తెలియజేశారు. సర్కిల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగించినా, కొనుగోలు అమ్మకాలు చేసిన క్షమించేది లేదని సి.ఐ సన్యాసనాయుడు అన్నారు. యువత డ్రగ్స్ కి బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన కోరారు. మహిళలు ,పిల్లల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సి.ఐ అన్నారు. మహిళలు గుడ్ టచ్, బాడ్ టచ్ లను తెలుసుకోవాలి అని ఆయన సూచనలు చేశారు.అదేవిధంగా మహిళా పోలీసులతో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని సి.ఐ సన్యాసినాయుడు తెలియజేశారు. ముఖ్యంగా సైబర్ నేరాలు




పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అనవసరమైన లింక్స్ ను తెరవద్దని ఆయన అన్నారు.యువత ఐపీఎల్ బెట్టింగ్లతో బంగారం లాంటి జీవితం నాశనం చేసుకోవద్దని, ఆన్లైన్ బెట్టింగ్స్ పూర్తిగా మోసపూరితమైనవని ఆయన యువతను ఉద్దేశించి చెప్పారు . ప్రతి ఒక్కరూ జీవితంలో కష్టపడి, కష్టపడిన దానిని మాత్రమే ఆశించాలని ఆయన హితవు పలికారు.

## మే 1 నుండి గొలుగొండలో గృహ గణన ప్రారంభం



గొలుగొండ : దేశవ్యాప్త జనగణన కార్యక్రమంలో భాగంగా గొలుగొండ మండలంలో మొదటి దశ గృహ గణన ప్రక్రియకు సర్వం సిద్ధమైంది. మే 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్ ఎన్యూమరేషన్ మరియు హౌసింగ్ ఎన్యూమరేషన్ కార్యక్రమాల కోసం నియమించబడిన సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లకు అధికారులు సామాగ్రిని అందజేశారు. గొలుగొండ తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిబ్బందికి అవసరమైన కిట్లు, గుర్తింపు కార్డులు మరియు నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొలుగొండ తహసీల్దార్ మరియు సెన్సస్ ఛార్జ్ ఆఫీసర్ మాట్లాడుతూ నెల రోజుల పాటు జరిగే ఈ గృహ గణన ప్రక్రియ అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో వివరాల సేకరణకు వచ్చే సిబ్బందికి మండల ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. ఎన్యూమరేటర్లు అడిగే వివరాలను ఖచ్చితంగా తెలియజేసి, తమ గృహ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ప్రణాళికలు, అభివృద్ధి పథకాల రూపకల్పనకు ఈ గణన గణాంకాలు ఎంతో దోహదపడతాయని, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రేపు శ్రీనివాసునికి చందనోత్సవం



ప్రజాస్వామ్యం ,విజయనగరం మే ఒకటో తేదీన ప్రముఖ భారతీయ తత్వదర్శన కేంద్రం శ్రీ క్షేత్రం లో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీనివాసునికి చందనోత్సవం నిర్వహిస్తున్నట్లు దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు పేర్కొన్నారు . వైశాఖ శుద్ధ పౌర్ణమి నాడు స్వామి వారి చల్లదనం కోసం చందనోత్సవం నిర్వహిస్తున్నామని భక్తులందరూ స్వామి వారిని దర్శించుకుని తరించాలని కోరారు

# మే 3న సంగీత సమారాధన



న్యూస్ టైమ్స్ ,విజయనగరం శ్రీ కామకోటి తౌర్యత్రిక ట్రస్ట్ సమర్పణలో శ్రీ పరమహంస ప రి వ్రా జ కా చా ర్య వ ర్య మూలామ్నాయ సర్వజ్ఞ శ్రీ కాంచీ కామకోటి పీఠాధీశ్వర జగద్గురు శ్రీ శంకరాచార్యశ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామి వారి ఆశీస్సులతో... నడిచే దేవుడు శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామివారి (పరమాచార్య వారి) జన్మ నక్షత్రం అనురాధ నక్షత్రాన్ని పురస్కరించుకొని సంగీత సమారాధన ఏర్పాటు చేస్తు న్నట్లు నిర్వాహకులు ఉపద్రష్ట వేంకట వరప్రసాద్ శర్మ పేర్కొన్నారు .ఈ నేపథ్యంలో మూడో తేదీ సాయంత్రం 6 గంటలకు శంకరమఠంలో సంగీత సమారాధనలో భాగంగా తిరువీధుల దేవి సుజాత గాత్రకచేరి ఉంటుందని వయొలిన్ పై మంగళగిరి శ్రీ వ్యాస్,మృదంగం పైన పి. సురేష్ కుమార్ వాయిద్య సహకారం అందిస్తారని విజయనగరం పురప్రజలం దరూ పాల్గొనవలసిందిగా ఆయన కోరారు

# క్యాన్సర్ నిర్ధారణ పరికరాన్ని రూపొందించిన గీతం పరిశోధకురాలు



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్‌కు చెందిన పరిశోధకురాలు మరియు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శాంతిలత పాండ్రంగి కేంద్రశాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) సహకారంతో నడుస్తున్న "నిది" పథకం క్రింది వివిధ రకాల క్యాన్సర్‌లను గుర్తించే ఒక సూక్ష్మ పరికరాన్ని (ప్రోటోటైప్)ని అభివృద్ధి చేశారు. క్యాన్సర్ నిర్ధారణను ప్రారంభ దశలోనే గుర్తించేలా, సామాన్యులకు అందుబాటులో ఉండేలా, తక్కువ ఖర్చుతో కూడిన పోర్టబుల్ పరికరాన్ని రూపొందించారు. కెన్‌డెక్ట్ డెక్స్ ఒక వినూత్న రోగ నిర్ధారణ వ్యవస్థ. ఈ కెన్‌డెక్ట్‌డెక్స్ అని పిలువబడే ఈ పరికరం, రక్తంలోని సీరమ్ ద్వారా పనిచేసే అతి తక్కువ హానికరమైన పరీక్షా విధానం. డాక్టర్ శాంతిలత గీతం విశ్వ విద్యాలయంలో చేసిన పరిశోధనల ఆధారంగా గుర్తించిన ఆరు పేటెంట్ పొందిన ప్రోటీన్ బయోమార్కర్ల, ప్యానెల్‌ను ఈ పరికరం ఉపయోగిస్తుంది. రక్తంలో ఉండే ఈ బయోమార్కర్లు క్యాన్సర్ సంబంధిత రసాయన మార్పులను గుర్తించడం ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్‌కు పునాదిగా నిలుస్తాయి. ఆరు బయోమార్కర్ల ప్యానెల్ అనేక రకాల క్యాన్సర్లను గుర్తించగలదు. లక్షిత క్యాన్సర్లు రొమ్ము, అండాశయం, గర్భాశయ ముఖద్వారం, గర్భాశయం, ప్రోస్టేట్, కాలేయం, ఊపిరితిత్తులు, నోరు మరియు మెదడు క్యాన్సర్ల వంటి ప్రాణాంతక వ్యాధులను ఇది గుర్తించగలదు. ఇప్పటివరకు సుమారు 350 మంది క్యాన్సర్ రోగుల సీరమ్ నమూనాలతో ఈ పరికరాన్ని పరీక్షించారు. దీని ఖచ్చితత్వాన్ని మరింత పెంచడానికి మరో 2,000 నుండి 3,000 నమూనాలతో పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న సిటి స్కాన్, పిఈటి స్కాన్ మరియు ఐహెచ్‌సి వంటి ఖరీదైన పరీక్షలకు ఈ పరికరం ఒక సరమైన ప్రత్యామ్నాయంగా మారుతుందని భావిస్తున్నారు. తక్కువ ఖర్చుతో ప్రారంభ దశలోనే క్యాన్సర్‌ను గుర్తించడం వల్ల మరణల రేటును గణనీయంగా తగ్గించవచ్చునని ఆమె తెలిపారు. డాక్టర్ శాంతిలత మాట్లాడుతూ అంతర్గత అవయవాలకు వచ్చే క్యాన్సర్ల లక్షణాలు స్పష్టంగా ఉండవు, దీనివల్ల అవి చివర దశలో బయటపడతాయి. ఈ పరికరాన్ని వార్షిక ఆరోగ్య పరీక్షల్లో భాగంగా చేర్చడం ద్వారా క్యాన్సర్‌ను ముందే గుర్తించి, సమర్ధవంతంగా చికిత్స అందించే అవకాశం ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ బయోమార్కర్ ప్యానెల్‌కు ఇప్పటికే పేటెంట్ లభించగా, ఈ పరికరాన్ని మరింత మెరుగుపరిచేందుకు గీతం ప్రాంగణంలోనే డాక్టర్ శాంతిలత స్థాపించిన ఇమ్యుసెల్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ అనే బయో టెక్నాలజీ స్టార్టప్ కృషి చేస్తోంది. పెద్ద ఎత్తున క్లినికల్ ట్రయల్స్ నిర్వహించడానికి మరియు ప్రభుత్వ అనుమతులు పొందేందుకు మరిన్ని నిధుల కోసం ప్రయత్నిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# కోరాడ వారి వివాహ వేడుకల్లో సిరిసహస్ర



పద్మనాభం : భీమిలి నియోజకవర్గం, పద్మనాభం మండలం, కోరాడ గ్రామంలో కోరాడ రాము, రామ తారకం దంపతుల కుమారుడు బంగా రుబాబు (రవి ) వివాహం గురువారం అత్యంత ఘనంగా జరిగింది. వారి ఆహ్వా నం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీనుసోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర ( సిరమ్మ ) పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. పద్మ నాభం మండల పార్టీ అధ్యక్షులు కోరాడ లక్ష్మణ్,స్థానిక ముఖ్య నాయకులు, చిన్న శ్రీ ను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యుదయ యుగ కర్త మహాకవి శ్రీ శ్రీ

ప్రజాస్వామ్యం , విజయనగరం :తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీ జయంతిని గురజాడ అప్పారావు స్వగృహంలో ఘనంగా నిర్వహించారు .కార్యక్రమంలో ముందుగా గురజాడ అప్పారావు విగ్రహానికి, మహాకవి శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు సాహితీ చరిత్రలో శ్రీశ్రీ ఒక విప్లవం అని తెలుగు కవిత్వాన్ని సంప్రదాయపు సంకెళ్ల నుంచి విముక్తి చేసి, సామాన్యుడి చెంతకు చేర్చిన యుగకర్త. అని అభివర్ణించారు .జనవిజ్ఞాన వేదిక జాతీయ నాయకులు డాక్టర్ ఎం వి ఆర్ కృష్ణాజీ మాట్లాడుతూ కవిత్వం అంటే అక్షరాల కూర్పు కాదు, అది ఒక సామాజిక బాధ్యత" అని నిరూపించిన మహనీయుడు శ్రీశ్రీ. ఆయన ప్రవేశపెట్టిన నూతన పోకడలు నేటికీ ఆధునిక తెలుగు



కవులకు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని అన్నారు . ఈ సమావేశంలో సమితి ఉపాధ్యక్షులు కాగుపాటి నారాయణమూర్తి ,సలహాదారు ముళ్ళపూడి సుభద్రాదేవి ,గురజాడ అప్పారావు కుటుంబీకులు ఇందిరా ప్రసాద్ దంపతులు , అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక సేవా సమితి ఉపాధ్యక్షులు డిమ్స్ రాజు ,విశ్వ సాహితీ కళావేదిక విజయనగరం జిల్లా అధ్యక్షులు భోగరాజు సూర్యలక్ష్మి, గీతా రాణి, తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించిన సన్ స్కూల్ విద్యార్థి విద్యార్థినిలు

భీమునిపట్నం ప్రజాస్వామ్యం భీమిలి మండలం, స్థానిక సన్ స్కూల్(2025-26)విద్యా సంవత్సరానికి గాను 10 వ తరగతి పరీక్షలకు 166 మంది విద్యార్థులు హాజరు కాగా 166 మంది విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణతతో పాటు 100% ఫస్ట్ క్లాసులను సాధించారు. వీరిలో 133 మంది విద్యార్థులు 500 పై బడి మార్కులు సాధించారని చెప్పారువీరిలో ప్రథమ స్థానంలోఎర్ర గోపి చందు 597 మార్కులు, సాధించాడని స్థానంలో బొట్ట అక్షయ 596 మార్కులు సాధించిందితృతీయ స్థానంలో కొయ్యా సాత్విక్ రెడ్డి 595 మార్కులసాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు ఉత్తమమైన ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులతో పాటు గణనీయమైన మార్కులు సాధించిన విద్యార్థులందరికీ సన్ స్కూల్ కరస్పాండెంట్ కైతపల్లి శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు.



## 18ఏళ్ల చిన్న నటి తో ప్రేమ..
# టాలీవుడ్ 'స్టైలిష్ విలన్' లవ్ స్టోరీ ఇంట్రెస్టింగ్!

టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో స్టైలిష్ విలన్ అనగానే చాలా మందికి వెంటనే గుర్తుకొచ్చే పేరు రాహుల్ దేవ్. హిందీతో పాటు తెలుగు సినిమాల్లో తనదైన విలనిజంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన, ఇప్పుడు తన వ్యక్తిగత జీవితంతో మరోసారి వార్తల్లో నిలిచారు. ప్రస్తుతం ఆయన లవ్ స్టోరీ.. సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది.1968 సెప్టెంబర్ 27న ఢిల్లీలో జన్మించిన రాహుల్ దేవ్, మంచి క్రమశిక్షణతో కూడిన కుటుంబంలో పెరిగారు. ఆయన తండ్రి పోలీస్ శాఖలో జాబ్ చేయడంతో చిన్ననాటి నుంచే స్ట్రిక్ట్ అబ్జర్వేషన్ మధ్య పెరిగారు. యాక్టింగ్ పై ఆసక్తితో సినీ ఇండస్ట్రీలోకి వచ్చిన ఆయన, 2000లో వచ్చిన ఛాంపియన్ సినిమాతో బాలీవుడ్ లో అరంగేట్రం చేశారు. తొలి చిత్రంతోనే ఉత్తమ విలన్ గా గుర్తింపు తెచ్చుకున్నారు. తర్వాత హిందీతో పాటు తెలుగు సినిమాల్లోనూ రాహుల్ దేవ్ తనదైన ముద్ర వేశారుసింహాద్రిలో బాలా నాయర్ పాత్ర ఆయన కెరీర్ లో మైలురాయిగా నిలిచింది. అలాగే ఆంధ్రావాలా, మున్నా, జై చిరంజీవ, టక్కరి దొంగ వంటి చిత్రాల్లో తన స్టైలిష్ విలనిజంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఫిట్ నెస్ విషయంలోనూ ఆయన ప్రత్యేకం. 57 ఏళ్ల వయసులో కూడా సిక్స్ ప్యాక్ తో యంగ్ హీరోలకు పోటీగా నిలుస్తున్నారు. అయితే ఆయన జీవితం అంత సాఫీగా సాగలేదు. 2009లో ఆయన భార్య రీనా దేవ్ క్యాన్సర్ తో మరణించడం ఆయనను తీవ్రంగా కలిచివేసింది. ఆ సమయంలో సినిమాలకు కొంతకాలం దూరంగా ఉండి, తన కుమారుడిని ఒంటరిగా పెంచడం ఆయనకు పెద్ద సవాలుగా మారింది. ఒక తండ్రిగా బాధ్యతలు నిర్వర్తించిన తర్వాత మళ్లీ కెరీర్ పై దృష్టి పెట్టారుఆ సమయంలో ఆయన జీవితంలోకి నటి, మోడల్ ముగ్ధా గాడ్సే వచ్చారు. 2013లో ఒక పరిచయం ద్వారా మొదలైన వారి స్నేహం క్రమంగా ప్రేమగా మారింది. ముఖ్యంగా వీరిద్దరి మధ్య 18 ఏళ్ల వయసు తేడా ఉండటం అప్పట్లో చర్చనీయాంశమైంది. అయినప్పటికీ, ఆ జంట తమ రిలేషన్ ను స్ట్రాంగ్ గా కొనసాగిస్తూ వస్తున్నారు. ముగ్ధా గాడ్సే మిస్ ఇండియా 2004 సెమీ ఫైనలిస్ట్ గా నిలిచిన తర్వాత మోడలింగ్ ద్వారా గుర్తింపు పొందారుతర్వాత బాలీవుడ్ లో కూడా పలు చిత్రాల్లో నటించారు. ఫిట్ నెస్, యోగా, ఆధ్యాత్మికతపై ఇద్దరికీ ఉన్న ఆసక్తి వీరిని మరింత దగ్గర చేసింది. గత కొన్నేళ్లుగా ఆ జంట సహజీవనం చేస్తూ తమ బంధాన్ని నిలబెట్టుకుంటున్నారు. వయసు తేడాపై సోషల్ మీడియాలో తరచూ ట్రోల్స్ వచ్చినప్పటికీ, రాహుల్ దేవ్ మాత్రం ప్రేమకు వయసుతో సంబంధం లేదంటూ రెస్పాండ్ అవుతుంటారు. ఇక ప్రొఫెషన్ పరంగా కూడా రాహుల్ దేవ్ ఆగలేదు. తెలుగు, హిందీతో పాటు పలు భాషల్లో 100కు పైగా చిత్రాల్లో నటించిన ఆయన, ప్రస్తుతం ఓటీటీల్లో కూడా సత్తా చాటుతున్నారు. ది ఎంపైర్, పాయిజన్ వంటి వెబ్ సిరీసుల్లో తన యాక్టింగ్ తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సిల్వర్ స్క్రీన్ పై భయపెట్టే విలన్ గా కనిపించే రాహుల్ దేవ్, నిజ జీవితంలో మంచి తండ్రిగా, క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా, ప్రేమకు కొత్త అర్థం ఇచ్చే వ్యక్తిగా నిలుస్తున్నారు. ఆయన లవ్ స్టోరీ కూడా అదే విషయం మరోసారి రుజువు చేస్తోంది.

# కిస్సిక్ ఫోజులతో సెగలు పుట్టిస్తున్న నేహా శర్మ.. ఫొటోస్ వైరల్!



తాజాగా ఈ ఫోటోలలో కిస్సిక్ అనిపించేలా ఫోజులిచ్చింది అంటూ ఈ ఫోటోలు చూసిన అభిమానులు సరదాగా కామెంట్లు చేస్తున్నారు.ఇటీవల కాలంలో హీరోయిన్లు ఒకరి తరువాత ఒకరు అందాలతో ఆకట్టుకుంటూ ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తున్న విషయం తెలిసిందే. మరికొంతమంది చేసేది ఒకటి రెండు సినిమాలే అయినా ఆ సినిమాలతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంటూ ఉంటారు. అలాంటి వారిలో నేహా శర్మ కూడా ఒకరు. రామ్ చరణ్ హీరోగా నటించిన చిరుత సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈమె మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకట్టుకుంది. అలా ఒక్క సినిమాతో లైమ్ లైట్లోకి వచ్చిన ఈమె ఆ తర్వాత కుర్రాడు అనే సినిమాలో నటించి, మరోసారి అందరి దృష్టిని ఆకట్టుకుందిఅలా ఒకవైపు సినిమాలలో నటిస్తూనే మరొకవైపు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను అలరిస్తున్న నేహా శర్మ.. తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా పంచుకున్న ఫోటోలు అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. తాజాగా ఈ ఫోటోలలో కిస్సిక్ అనిపించేలా ఫోజులిచ్చింది అంటూ ఈ ఫోటోలు చూసిన అభిమానులు సరదాగా కామెంట్లు చేస్తున్నారు. క్రీమ్ కలర్ నైటీను తలపించేలా షార్ట్ డ్రెస్ ధరించి.. అందులో అందాలు ఆరబోస్తూ విభిన్నమైన ఫోజులిస్తూ ప్రేక్షకులను మెప్పించింది. మొత్తానికి అయితే సినిమాలలో నటిస్తూనే మరొకవైపు ఇలా సోషల్ మీడియా వేదికగా అందాలు ఆరబోస్తూ షేర్ చేసిన ఫోటోలు విపరీతంగా వైరల్ అవుతున్నాయినేహా శర్మ విషయానికి వస్తే 1987 నవంబర్ 21న బీహార్ లోని భాగల్పూర్ లో జన్మించింది. ఈమె తండ్రి అజిత్ శర్మ వ్యాపారవేత్త, రాజకీయ నాయకులు కూడా.. భగల్పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇక నేహా శర్మ బీహార్ లోని మౌంట్ కర్మల్ లో ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేసిన ఈమె న్యూఢిల్లీలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ కళాశాలలో ఫ్యాషన్ డిజైన్ కోర్సు కూడా పూర్తి చేసింద్ని వయసులోనే ఆస్తమా వ్యాధితో ఇబ్బంది పడ్డ ఈమెకి.. ఈ వ్యాధి నుంచి బయటపడడానికి హైదరాబాద్ కి చెందిన కుటుంబం సహాయపడింది అనే కామెంట్లు గతంలో చేసింది. ఇకపోతే ఈమె సోదరీ ఆయిషా శర్మ కూడా నటిగా కెరియర్ను కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ఈమె 2018 లో వచ్చిన సత్యమేవ జయతే సినిమాలో నటించినది.ఇకపోతే చిరుత , కుర్రాడు సినిమా తర్వాత మరో తెలుగు చిత్రంలో నటించలేదు. హిందీలోనే సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న నేహా శర్మ.. ఇప్పుడిలా అందాలు ఆరబోస్తూ ఫోటోలు షేర్ చేయడంతో మళ్లీ హీరోయిన్గా తెలుగులో రీ ఎంట్రీ ఇవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు.. మరి అమ్మడికి ఆ అదృష్టం ఎప్పుడు తలుపు తడుతుందో చూడాలి.

## కల్కి 2 : రెండు పుకార్లలో ఒకటి క్లారిటీ!



ప్రభాస్ హీరోగా రూపొంది బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న 'కల్కి' సినిమాకు సీక్వెల్ రావాల్సి ఉంది. దర్శకుడు నాగ్ అశ్విన్ ఆ పనిలోనే ఉన్నాడని సమాచారం అందుతోంది. అయితే సీక్వెల్‌కి సంబంధించి ఇప్పటికే కొన్ని సీన్స్ చిత్రీకరణ జరిపారని, మరో రెండు మూడు నెలల షూటింగ్ జరిపితే సినిమా పూర్తి కానున్నట్లు చెబుతున్నారు. కానీ ఇప్పటి వరకు ఆ విషయమై ఎలాంటి క్లారిటీ లేదు. భవిష్యత్తు ఎలా ఉండబోతుందో చూపించిన కల్కి కి సీక్వెల్‌గా రాబోతున్న కల్కి 2 లో మాత్రం చాలా వెనక్కి తీసుకు వెళ్లబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అసలు విషయం ఏంటి అనేది క్లారిటీ రావాల్సి ఉంది. కల్కి వచ్చి రెండు ఏళ్లు కావస్తోంది.

# టాక్సీవాలా' భామ ఘాటు ఫోజులు..

వైట్ రిబ్బెడ్ టాప్‌లో మెరిసిపోతూ "ఐ యామ్ సచ్ ఏ గుడ్ గర్ల్" అంటూ ఆమె ఇచ్చిన క్యాప్షన్ ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్ గా మారింది.టాలీవుడ్ బ్యూటీ ప్రియాంక జవాల్కర్ సోషల్ మీడియాలో మరోసారి సెగలు రేపుతోంది. తన గ్లామర్‌తో కుర్రకారును కట్టిపడేసే ఈ అచ్చతెలుగు చిన్నది, తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన ఫోటోలు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. వైట్ రిబ్బెడ్ టాప్‌లో మెరిసిపోతూ "ఐ యామ్ సచ్ ఏ గుడ్ గర్ల్" అంటూ ఆమె ఇచ్చిన క్యాప్షన్ ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. నిమిషాల్లోనే వైరల్ అయిన ఈ ఫోటోషూట్ విశేషాలు మీకోసం..సోషల్ మీడియాను షేక్ చేస్తున్న 'గుడ్ గర్ల్':తెలుగు తెరపై తనదైన ముద్ర వేసిన ప్రియాంక జవాల్కర్, ఇన్‌స్టాగ్రామ్‌లో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోల్లో 'వైట్ రిబ్బెడ్ స్కూప్-నెక్ టాప్' ధరించి చాలా స్టైలిష్‌గా కనిపిస్తోంది. మోచేతి వరకు ఉన్న స్లీవ్స్‌తో, ఆ వైట్ డ్రస్సులో ప్రియాంక సోయగం నెటిజన్లను కళ్లార్పకుండా చేస్తోంది. కేవలం ఫోటోలే కాదు, దానికి ఆమె జోడించిన "నేను చాలా మంచి అమ్మాయిని" అనే క్యాప్షన్ ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకర్షిస్తోంది.అచ్చ తెలుగు అందం.. అనంతపురం టు ఇండస్ట్రీ:ప్రియాంక జవాల్కర్ స్వస్థలం అనంతపురం. ఫ్యాషన్ డిజైనింగ్‌లో శిక్షణ పొందిన ఈమె, తన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడం ద్వారా ఇండస్ట్రీ వైపు రావటానికి తొలి అడుగు పడింది. 2017లో 'కలా వరం ఆయే' సినిమాతో కెరీర్ ప్రారంభించినా, 2018లో విజయ్ దేవరకొండ సరసన వచ్చిన 'టాక్సీవాలా' ఆమెకు భారీ బ్రేక్ ఇచ్చింది. ఇక ఆ సినిమాలో తన నటనతో పాటు గ్లామర్‌తోనూ యూత్‌లో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుందివిభిన్న పాత్రలతో మెప్పించిన నటి:'టాక్సీవాలా' సక్సెస్ తర్వాత ప్రియాంక వరుస అవకాశాలను అందుకుంది. సత్యదేవ్ సరసన తిమ్మరుసు, కిరణ్ అబ్బవరం పక్కన ఎస్.ఆర్. కళ్యాణమండపం వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. ముఖ్యంగా గమనం చిత్రంలో ఆమె నటనకు ఫిలింఫేర్ ఉత్తమ సహాయ నటి విభాగంలో నామినేషన్ కూడా దక్కింది. అంటే కేవలం గ్లామర్ మాత్రమే కాదు, నటనలోనూ తనకు తానే సాటి అని నిరూపించుకుంప్రస్తుతం ఏం చేస్తోంది?:2024లో వచ్చిన బ్లాక్ బస్టర్ హిట్ 'టిల్లు స్క్వేర్'లో ప్రియాంక ఒక చిన్న అతిథి పాత్రలో కనిపించి సర్ప్రైజ్ చేసింది. ఆ సినిమాలో కాసేపు కనిపించినా తన గ్లామర్‌తో ఆకట్టుకుంది. ప్రస్తుతం మరిన్ని పెద్ద ప్రాజెక్టుల్లో అవకాశాల కోసం ఈ అనంతపురం బ్యూటీ ప్రయత్నిస్తోంది. ఇక సోషల్ మీడియాలో నిత్యం ట్రెండింగ్‌లో ఉంటూ దర్శకులను, ప్రేక్షకులను తన వైపు తిప్పుకుంటోంది.నటిగానే కాకుండా ప్రియాంక జవాల్కర్‌కు ఫ్యాషన్ డిజైనింగ్‌లో మంచి అనుభవం వుంది, అందుకే ఆమె వేసుకునే డ్రెస్సులు చాలా విభిన్నంగా, ట్రెండీగా ఉంటాయి. తాజాగా వైరల్ అవుతున్న వైట్ టాప్ ఫోటోషూట్ కూడా ఆమె ఫ్యాషన్ సెన్స్‌కు నిదర్శనం. తెలుగు అమ్మాయిలు గ్లామర్ పరంగా ఎవరికీ తీసిపోరని ఈమె తన ప్రతి ఫోటోషూట్‌తో నిరూపిస్తూనే ఉంది.ప్రియాంక జవాల్కర్ పెట్టిన ఈ 'గుడ్ గర్ల్' పోస్ట్ కు లైకుల వర్షం కురుస్తోందిఇక అచ్చతెలుగు అందాలు అరుదైపోతున్న ఈ కాలంలో, ప్రియాంక లాంటి నటీమణులు ఇండస్ట్రీలో రాణించడం విశేషం. మరి ఈ గ్లామరస్ పోస్ట్‌లు చూసిన తర్వాత అయినా మన డైరెక్టర్లు ఆమెకు మరిన్ని క్రేజీ ఆఫర్లు ఇస్తారేమో చూడాలి. ఏది ఏమైనా ప్రియాంక జవాల్కర్ లేటెస్ట్ లుక్ మాత్రం కుర్రాళ్ళ గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది!



## ఘనంగా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పెళ్లి.. లేటెస్ట్ ఫోటోలు వైరల్!



టాలీవుడ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఓ ఇంటివాడయ్యాడు. తన ప్రేయసి కావ్య రెడ్డితో కలిసి బుధవారం రాత్రి ఏడడుగులు వేశాడు. తిరుమలలోని వేంకటేశ్వర స్వామి సాక్షిగా అత్యంత వైభవంగా, సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వివాహ వేడుకకు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ వేడుకతో బెల్లంకొండ తన వైవాహిక జీవితాన్ని ఘనంగా ప్రారంభించాడు.ఆ విశేషాలు చూద్దాం.. సన్నిధిలో పెళ్లి వేడుక:సినిమా ఆర్భాటాలకు దూరంగా, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా తిరుమల శ్రీవారి సన్నిధిలో నిర్ణయించిన ముహూర్తానికే (11: 05గంటలు) వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య కావ్య మెడలో శ్రీనివాస్ మూడుముళ్లు వేశాడు. ఈ వేడుకలో రెండు కుటుంబాల సభ్యులతో పాటు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇక తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సాక్షిగా వివాహ బంధంలోకి అడుగుపెట్టిన బెల్లంకొండ సాయి శ్రీనివాస్, పెళ్లి తర్వాత దంపతులుగా స్వామి వారిని దర్శించుకున్నారు.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET-PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022